# ఆధ్యాత్మిక శోభతో జడ్చర్లలో జగన్నాథ్ రథయాత్ర

- పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి





**మిడ్జిల్, జూలై 18, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపాలిటీలో తొలిసారిగా నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర మహోత్సవంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్రమ్మల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగి స్వామివారి ఆశీస్సులు పొందారు. వారు మాట్లాడుతూ, శ్రీ జగన్నాథుని రథయాత్ర భారతీయ సనాతన సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సేవాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. జడ్చర్లలో తొలిసారిగా ఈ మహోత్సవాన్ని నిర్వహించిన ఇస్కాన్ సంస్థ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ధార్మిక కార్యక్రమశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలి: బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

- పెరుకవాడ 33వ డివిజన్‌లో ముమ్మరంగా ఓటర్ ప్రత్యేక సవరణ డ్రైవ్
- బిఎల్ఓలకు ఎన్యుమరేషన్ ఫారమ్స్ అందజేసిన బీజేపీ నాయకులు



**ఉమ్మడి వరంగల్ జూలై 18 (నేటి దర్శిని బ్యూరో):** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం, పెరుకవాడ 33వ డివిజన్ పరిధిలోని ప్రతాపరుద్ర కమ్యూనిటీ హాల్, మహాత్మా గాంధీ కమ్యూనిటీ లో బీజేపీ జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్, జిల్లా నాయకులు మెంగని నరేష్ ఆధ్వర్యంలో ఓటర్ ప్రత్యేక సవరణ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై, డ్రైవ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఓటర్ల సవరణ, కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 33వ డివిజన్ పరిధిలో కొత్తగా ఓటు హక్కు వచ్చే యువతీ యువకులకు, అలాగే మార్పులు చేర్పులు ఉన్న స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ముద్దసాని కృష్ణ , బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు లు, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

# తిరుమలగిరి సాగర్‌లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**తిరుమలగిరి సాగర్, జూలై 18 (నేటి దర్శిని):** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జగదీష్ రెడ్డి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్రతో పాటు, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో జగదీష్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, మండల ఉపాధ్యక్షుడు చవ్వ నాసర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగేండ్ల వెంకట్ రెడ్డి, ఎల్లాపురం గ్రామ సర్పంచ్ రావులపాటి రాజు, మండల బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు మేకపోతుల కార్తీక్, కార్మిక విభాగం మాజీ అధ్యక్షుడు చింతకాయల సీతారాములు, మాజీ సర్పంచులు ఇస్లావత్ చందులాల్, ఆంగోత్ కోట్య నాయక్, కాంసాని పురుషోత్తం, వీరబోయిన మల్లికార్జున్, కొత్తపల్లి శ్రీను, నర్సింగ్ వెంకటేశం గౌడ్, లింగాల మొగులయ్య, దుబ్బ కోటేష్, ఆంగోత్ స్వామి నాయక్, రాచమల్ల ఆంజనేయులు, మహేశ్వరం రాంబాబు, ఇరిగి రవి, పల్లె నరేష్, ఇరిగి విజయలక్ష్మి, పాతనబోయిన వనమాల, దేవరకొండ మురళి, జూపల్లి గోపీకృష్ణ, వల్లపు చిన్న ఎల్లయ్య, బత్తుల అబ్బయ్య, పాతనబోయిన చంద్రయ్య, ఆంగోత్ మహేష్, ఆంగోత్ సీతారాం, ఆంగోత్ శ్రీను, ధరావత్ సూర, కోటేష్, నర్సింహా, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్నినో,నానో యూరియాపై రైతులకు అవగాహన



**మిడ్జిల్, జులై 18 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలంలోని మసిగొండ్లపల్లి గ్రామంలో ఎల్నినో నానో యూరియా పై శనివారం ఏ.ఈ.ఓ అనిత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నాయి రైతులు ఆరుతడి పంటలతో వ్యవసాయం సాగించాలని సూచించారు. ఆరుతడి పంటలకు నానో యూరియాతో పాటు ఫార్మర్ ఫార్మసిస్ట్రేషన్ మరియు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం యాదవ్ గ్రామ రైతులు యువకులు ఉన్నారు.

# 20 నుంచి చాకలిశెరిపల్లిలో భూ పునఃసర్వే ప్రారంభం

- రైతులు, గ్రామస్తులందరూ సహకరించాలి- అధికారుల విజ్ఞప్తి

**చింతపల్లి, జూలై 18 (నేటి దర్శిని):** చింతపల్లి మండలం చాకలిశెరిపల్లి గ్రామంలో జూలై 20 (సోమవారం) నుంచి భూ పునఃసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి రైతులు, గ్రామస్తులందరూ చురుకుగా పాల్గొని పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇప్పటికే జూలై 17న గ్రామంలో రైతులు, భూ యజమానులు, గ్రామస్తులకు భూ పునఃసర్వే లక్ష్యాలు, ప్రయోజనాలు, ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. భూ రికార్డులను మరింత ఖచ్చితంగా రూపొందించడం, భూ వివాదాలను తగ్గించడం, పారదర్శక భూ నిర్వహణకు ఈ సర్వే దోహదపడుతుందని వివరించారు. జూలై 20 నుంచి ప్రారంభమయ్యే సర్వే సందర్భంగా రైతులు తమ భూములకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై అధికారులకు సహకరించాలని సూచించారు. గ్రామంలో భూ పునఃసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# హెల్త్ కార్డులపై స్పష్టత.. ఉద్యోగులకు ఊరట

- ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన టీఎన్జీవో జడ్చర్ల తాలుకా అధ్యక్షుడు



**మిడ్జిల్, జులై 18, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హెల్త్ కార్డుల వినియోగంపై నెలకొన్న అనిశ్చితికి ప్రభుత్వం తెరదించడాన్ని టీఎన్జీవో జడ్చర్ల తాలుకా అధ్యక్షుడు కావలి తిరుపతయ్య స్వాగతించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎంపానెల్డ్ ఆస్పత్రులు హెల్త్ కార్డులను తప్పనిసరిగా అంగీకరించి వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు ఉద్యోగ వర్గాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. హెల్త్ కార్డులను నిరాకరించే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేయడం అభినందనీయమని అన్నారు. హెల్త్ కార్డుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం సానుకూల పరిణామమని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్పష్టమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెల్త్ కార్డుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి టీఎన్జీవో జడ్చర్ల తాలుకా కమిటీ తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- చింతపల్లి మండలంలోని హాస్టళ్లు, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించిన మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందయ్య



**చింతపల్లి, జూలై 18 నేటి దర్శిని :** చింతపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందయ్య శనివారం మండలంలోని మూడు ప్రభుత్వ హాస్టళ్లతో పాటు జెడ్పీహెచ్ఎస్ (గ్రాఈూ) చింతపల్లి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన విధానం, పాఠశాల నిర్వహణపై ఆరా తీశారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే హాస్టళ్లు, పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఎంపీడీఓ సుజాత, ఎంఈఓ అంజయ్య, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు, జూలై 18: (నేటి దర్శిని):** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గుర్రంపోడు మండల కేంద్రంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు, పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, జగదీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి నేటి వరకు జిల్లా అభివృద్ధిలో ఆయన పోషించిన పాత్రను, అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో గుర్రంపోడు మండలానికి చెందిన మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు మరియు జగదీష్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

